క్లుప్తంగా

సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించాలి

మోత్కూరు : రైతులకు సబ్సిడీపై ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించాలని రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా నకిలీ విత్తనాలు అమ్మే షాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. లైసెన్సులు లేని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సీజ్ చేయాలన్నారు. ఎరువుల దుకాణాల్లో ధరల పట్టిక ఏర్పాటు చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాని రైతులందరికీ వెంటనే మాఫీ చేయాలని కోరారు. సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న భక్తులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆదివారం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జూన్ 11 నుండి 14 వరకు తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత ఎగమాటి రాంరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముప్ప వెంకట్‌రెడ్డి, ఆలయ స్థల దాత సూరం సోమిరెడ్డి, ఉపాధ్యక్షులు కొప్పుల కరుణాకర్ రెడ్డి, గుండా మల్లేషం, ప్రధాన కార్యదర్శి సోమ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మెట్టు మంగేష్, కోశాధికారి ఆమనగంటి వెంకట్‌రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, గనగాని నర్సింహ్మ, బాబుచారి, సోలిపురం చంద్రారెడ్డి, సభ్యులు మొగుళ్లపల్లి సోమయ్య, శైలజ, మర్రి జయశ్రీ, ముప్ప తిరుమల్‌రెడ్డి, గుండా బాలాజీ, గనగాని నర్సింహ, వెంకటేశ్వర్లు, చొల్లేటి నరేష్, కె.మహేందర్ పాల్గొన్నారు.

నిరాహార దీక్షను జయప్రదం చేయాలి

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న నిరాహార దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగిశెట్టి క్రిష్టఫర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జూన్ 2వ తేదీ లోపు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కమిటీ రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్, నాయకులు కొండపురం శ్రీను, గాజుల యాదగిరి, చేర్యాల సుగుణమ్మ,మంటి లింగయ్య, గంగదారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణోత్సవం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

తుర్కపల్లి : మండలంలోని కొండాపూర్ గ్రామంలో శ్రీ మాతా ఆశ్రమంలో శ్రీసర్వ శక్తి స్వరూపిణి మాత ఆలయ వార్షికోత్సవాన్ని ఆది వారం మాత, సర్వేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రయంలో బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణశర్మ, అప్పల గోపాలశర్మ, బావానంద శర్మ, పాల్గొన్నారు. శ్రీమాత దార్మిక సేవా సమితి దర్మకర్త తోలిచుక్క మాదవి శ్యాం కుమార్, సింగం వేంకటేష్, తూటి లచ్చయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


వేడుకలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మతల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు తీసుకొచ్చి సమర్పించారు. వేడుకల్లో ఉత్సవ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొదుబావిగూడెంలో శ్రీకంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు ఆదివారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా గౌడ కులస్తులు వన భోజనాలకు వెళ్లారు.

శంకుస్థాపనకే పరిమితం

- మల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరు
- 2023లో ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన
- నేటికీ ప్రారంభం కాని పనులు


మల శుద్ధీకరణ కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ (ఫైల్)

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు శంకుస్థాపనకే పరిమితమైంది. మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డులో ఫీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టీపీ)ను నిర్మించేందుకు రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయి. మున్సిపల్ కేంద్రంలోని లూర్దునగర్ కాలనీలో వెనుక భాగంలోని 947 సర్వే నంబర్‌లోని ఎకరం స్థలాన్ని మల శుద్ధీకరణ ప్లాంట్ నిర్మాణానికి కేటాయించారు. హైదరాబాద్‌కు చెందిన ఎర్తింగ్ ప్రాజెక్టు సంస్థ టెండర్ దక్కించుకున్నారు. 2023 మార్చి 31న మల శుద్ధీకరణ కేంద్రం నిర్మాణ పనులకు అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. 5కేఎస్‌డి సామర్థ్యం గల ఫీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి రూ.3.50 లక్షల వ్యయంతో అక్కడ విద్యుత్ సౌకర్యం కల్పించారు. కానీ వివిధ కారణాలతో నేటికీ ఆ పనులు ప్రారంభం కాలేదు.

ప్లాంట్ ఏర్పాటు లక్ష్యం

మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల పరిధిలో సుమారు 20 వేల జనాభా ఉంది. మున్సిపాలిటీ పరిధిలోని ఇళ్లలో నిండిన సెప్టిక్ ట్యాంకుల నుంచి మలాన్ని ట్యాంకర్ల ద్వారా రవాణా చేస్తూ, పట్టణ శివారు ప్రాంతాలు, చెరువు, కుంటల్లో వదిలేయడంతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రజలు అనారోగ్యం, వ్యాధుల బారిన పడుతున్నారు. పర్యావరణం కలుషితం అవుతుంది. అయితే మల శుద్ధీకరణ కేంద్రం నిర్మించి మున్సిపాలిటీలో సేకరించిన వ్యర్థాలను ప్లాంట్‌లో శుద్ధి చేసి ఎరువుగా మార్చి ఆ ఎరువులను విక్రయించి మున్సిపాలిటీకి అదనపు ఆదాయం సమకూర్చుకోవాలన్నదే ఈ ప్లాంట్ లక్ష్యం. అయితే ప్లాంట్ నిర్మాణంలో జాప్యం జరుగుతుండడంతో మున్సిపాలిటీ లక్ష్యం నెరవేరకుండా పోతోంది.

ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయాలి



"మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే చెరువులు, కుంటలు, బిక్కేరు వాగు కలుషితం కాదు. ప్రధానంగా పర్యావరణానికి ఎంతో దోహద పడనుంది. ప్రభుత్వం స్పందించి మల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరుతున్నాం.

– ఎద్ల రాము, మోత్కూరు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



"మానవ వ్యర్థాల శుద్ధీ కేంద్రం పనుల నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. గతంలో నిర్దేశిత స్థలంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సౌకర్యం కూడా కల్పించారు. నిధులు మంజూరు కాక పోవడంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడానికి ముందుకు రాలేదు.

– సతీష్‌కుమార్, కమిషనర్

ఉగ్ర నిర్మూలనే మోదీ సర్కార్ లక్ష్యం



తిరంగా యాత్రలో పాల్గొన్న నాయకులు

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

ఆలేరు: ఉగ్రవాదాన్ని అణిచివేయడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పని చేస్తుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంతో పాటు వీర జవాన్లకు సంఘీభావంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరులో నిర్వహించిన తిరంగ యాత్రలో ఆయన మాట్లాడారు. పాక్ దేశంపైన కాదు.. కేవలం ఉగ్ర శిబిరాలపైనే భారత సైనిక దాడులు జరిగాయన్నారు. ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాక్‌పై యుద్ధం చేయాల్సి వస్తే ప్రపంచ చిత్రపటంలో ఆ దేశం ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పోలీసులు రోహింగ్యాలను గుర్తించి వెంటనే వారిని పంపించాలన్నారు. దేశ రక్షణకు మోదీ సర్కారు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. దేశాన్ని ఆర్థిక ప్రగతిలో నాల్గో స్థానికి తీసుకువెళ్లిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. వీరమరణం పొందిన జవాన్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ర్యాలీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, తిరంగ యాత్ర జిల్లా కో-కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, విద్యావేత్త బండి రాజుల శంకర్, జిల్లా అధికార ప్రతినిధి దశరథ, పట్టణ అధ్యక్షుడు గంగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్,ఓబీసీ ప్రధానకార్యదర్శి కృష్ణ, జహంగీర్, సందీప్,సృజన్,వెంకటేష్‌తో పాటు పార్టీలకతీతంగా నేతలు, స్వచ్ఛంద, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రాజాపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

రాజాపేట : మండకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2001-02బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000–01బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు యాదిరెడ్డి, ఉపాధ్యాయులు మోర బాలగంగాధర్ రెడ్డి, వెంకటేశం, అంజిరెడ్డి, సత్తయ్య, రాజయ్య, అప్పటి విద్యార్థులు సురపంగ శ్రీనివాస్, బొట్ల నరేష్, వడ్డెబోయిన పాండు, వంగాల నాగరాజు, రేగు ఉపేందర్, నాంపల్లి నర్సింహులు, గాజుల భాస్కర్, వంగాల మల్లేష్, శీల రమేష్, బొలగాని శేఖర్, చీరాల మల్లేష్, మంజుల, మణెమ్మ, కీర్తన, బాలమణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సాయి విద్యామందిర్ హైస్కూల్‌లో 2004–05 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. పాఠశాల ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు మూర్తి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు సుచరిత, మాధవి, స్పందన, రేణుక, గీతారాణి, సుభాష్, శ్రీకాంత్, నరేందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, శ్రీనివాస్, గౌస్, నర్సింహ, కరుణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


మోటకొండూర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకంకావాలి

- మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్


సర్వాయిపాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మధుయాష్కి గౌడ్

రామన్నపేట : సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలని ఏఐసీసీ నాయకుడు మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మునిపంపుల గ్రామంలో స్థానిక కల్లుగీత (గౌడ) పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జనాభాలో 18శాతంగా ఉన్న గౌడ కులస్తులు యాదవులు, ముదిరాజ్‌లతో పాటు ఎస్సీ, ఎస్టీలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించి పూలే, అంబేడ్కర్ పాపన్నల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విగ్రహదాత, చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులుగౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు పబ్బు వీరస్వామి, ఎంపీ రమణ, పల్లె లక్ష్మణ్‌రావు., బాలగోని జయరాములు, ముద్దం నర్సింహగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి దుర్గయ్య, కార్యదర్శి తొలుపునూరి చంద్రశేఖర్, కమ్మంపాటి శ్రీనివాస్, ఉయ్యాల లక్ష్మీనర్సు, మామిండ్ల అశోక్, రవికుమార్, మామిండ్ల కుమారస్వామి, శ్రీను, కూనూరు లింగస్వామి, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

సకాలంలో సీఎంఆర్ ఇవ్వాలి : ఎమ్మెల్యే


రైస్ మిల్ అసోసియేషన్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)ను సకాలంలో ఇవ్వాలని ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో నిర్మించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనాన్ని ఆదివారం అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మార్తా వెంకటేశం, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అవేజ్ చిస్తీ, మిల్లర్స్ అసోసియేసన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి, కోశాధికాఇ గౌరిశెట్టి అశోక్, వి.మోహన్ రెడ్డి, టి. చంద్రపాల్, జిల్లా వెంకటరమణ, ఇల్లందుల మల్లేష్, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటన

పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పర్యటించారు. కాలేజ్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిశారు. ప్రిన్స్ కార్నర్ వద్ద డ్రెయినేజీని పరిశీలించారు. జగదేవ్‌పూర్ బ్రిడ్జి రోడ్డును పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో ప్రధాన రోడ్లు ఇరుకుగా లేకుండా అక్రమణాలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, నాయకులు పోతంశెట్టి వెంకటేష్, లాయిఖ్అహ్మద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజానాట్య మండలి వ్యవస్థాపక దినోత్సవం

ఆలేరు: పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ప్రజానాట్యమండలి వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ హేమలత, అంజమ్మ, సుగుణమ్మ, మణమ్మ, లక్ష్మి, కృష్ణమ్మ పాల్గొన్నారు.

రాచకాల్వపై బ్రిడ్జి నిర్మించాలి


రాచకాల్వను పరిశీలిస్తున్న నాయకులు

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామంలో వ్యవసాయ పొలాల వద్దకు రైతులు వెళ్లేందుకు వడపర్తి కత్వ నుంచి భువనగిరి పెద్ద చెరువులోకి నీరు వెళ్లే రాచ కాల్వ పై బ్రిడ్జిని నిర్మించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని హన్మాపురం గ్రామంలో రాచకాల్వను సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హన్మాపురం గ్రామానికి చెందిన రైతులు తమకు చెందిన పశువులు, మేకలతో పాటు వారు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు రాచకాల్వ దాటి వెళ్లడానికి ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో నిత్యం గ్రామ రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గ్రామ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, రైతులు రాములు, మల్లయ్య, అంజయ్య, రాజేష్, మహేష్, శివ, ప్రభాకర్, పద్మారెడ్డి, పద్మ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రాజాపేట : మండలంలోని పాముకుంట, మల్లగూడెం రెడ్డి సంఘం గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాపోలు నారార్జున్ రెడ్డి, అధ్యక్షుడిగా జన్నెపల్లి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మాలి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల నరేష్ రెడ్డి, కార్యదర్శిగా రాపోలు నవీన్ రెడ్డి, కోశాధికారిగా రాపోలు రాం చంద్రా రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రాపోలు వసంత, బీరెల్లి శాంత, రాపోలు నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాపోలు రమేష్ రెడ్డి, బంగార్ రెడ్డి, సుంకు సోమిరెడ్డిలను ఎన్నుకున్నారు.

పద్మశాలీ సంఘం కమిటీ..

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలో ఆ దివారం శ్రీ భక్తమార్కండేయ పద్మశాలీ సంఘం కమిటీ సమావేశాన్ని అధ్యక్షుడు చిన్నం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం కమిటీ ఉపాధ్యక్షులుగా ఆడెపు రాజు, బిర్రు బాలకిషన్, ప్రధాన కార్యదర్శిగా గొట్టి పాముల సాయికృష్ణ, సహాయ కార్యదర్శి బల్ల కృష్ణ, గర్దాసు శ్రీశైలం, కోశాధికారి చుంచు నారాయణ. కార్యవర్గ సభ్యులుగా స్వర్గం బాలకిషన్, పొట్టబత్తిని వెంకటేశం, పెంట రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ధర్నా


నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామం నుంచి రేవనపల్లి వరకు గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు ఆదివారం గ్రామ శివారులోని రోడ్డుపై ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, నాయకులు మొగిలిపాక యాదగిరి, నోముల మాధవరెడ్డి, మొగిలిపాక సంతోష్, చింతల రామకృష్ణ, ఎర్ర కంఠం, ఎర్ర విక్రమ్, పెద్దిరెడ్డి యాదగిరి, గరిసె జంగయ్య, ఎర్ర చిన్న శంకరయ్య, శ్రీనివాస్, బుచ్చిబాబు, బోయిని కనకయ్య, చంద్రయ్య, భానుప్రకాశ్‌రెడ్డి, పవన్, మురళి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : సీపీఐ బలోపేతానికి కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఇంద్రియాల గ్రామంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ మహాసభలు నిర్వహించి కొత్త గ్రామశాఖ కమిటీలను నియమించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి గోదశ్ల నాగభూషణం, గీతపనివారల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పబ్బు యాదయ్య, జిల్లా కౌన్సిల్‌సభ్యుడు బీమగాని నర్సింహ, పోచంపల్లి పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, సంగెం గణేశ్, శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ వీక్షించిన బీజేపీ శ్రేణులు


రామన్నపేట : మన్‌కీబాత్ వీక్షిస్తున్న నాయకులు

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామంలో 17వ బూత్ అధ్యక్షుడు చిలుక నరసింహ యాదవ్ ఇంట్లో ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మన్ కీ బాత్ కో ఆర్డినేటర్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్, ఇట్టబోయిన అంజనేయులు, కడమంచి సైదులు, గణేష్, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని 41వ బూత్‌లో ఆదివారం మన్‌కీబాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి స్టేట్‌కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, బొడిగె లక్ష్మన్, జంగిలి సత్యనారాయణ, అంజన్‌కుమార్, బెల్లి లింగస్వామి, శంకర్‌రెడ్డి, డాకోజు నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుర్కపల్లి : మండలంలోని ఇబ్రహింపూర్ గ్రామానికి చెందిన మర్యాల నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. . అదే గ్రామానికి చెందిన అన్నం కుటుంబ సభ్యులు ఆదివారం మృతుడి కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో అన్నం కిషన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి, బాల్‌రెడ్డి,పుష్పమ్మ, అరుణ్ తదితరులు ఉన్నారు.

వలిగొండ: మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు కల్లూరు సత్తయ్య ఆదివారం మృతి చెందాడు. మృతదేహాన్ని మాజీ సర్పంచ్ కావటి మత్స్యగిరి సందర్శించి నివాళులర్పిచారు. బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కొండే నర్సింహ, నాయకులు జనార్దన్, వెంకటేష్, సురేష్, పద్మ, కొండయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో నిరుపేదకు ఇల్లు నిర్మాణం

- దాతృత్వం చాటుకున్న రాజాపేట గ్రామస్తులు


బాలనరసమ్మకు గ్రామస్తులు నిర్మించి ఇచ్చిన ఇల్లు

రాజాపేట: ఉండటానికి ఇల్లు లేక బాత్రూంలోనే నివాసముంటున్న నిరుపేద మహిళకు దాతల సహకారంతో గ్రామస్తులు ఇల్లు నిర్మించి ఇచ్చారు. రాజాపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సిరిపంగ బాలనరసమ్మ కూలి పనులు చేసుకుంటూ ఒంటరిగా జీవనం సాగిస్తోంది. ఆమె భర్త గతంలోనే మృతిచెందాడు. బాలనర్సమ్మకు ఒక కుమార్తె ఉండగా.. ఆమె పెళ్లి కూడా చాలా ఏళ్ల క్రితమే చేసింది. బాలనర్సమ్మ గ్రామంలో తనకు ఉన్న స్థలంలో పూరిగుడిసె వేసుకొని నివాసం ఉండేది. కొన్ని నెలల క్రితం ఈదురుగాలులతో కురిసిన వర్షానికి ఆ పూరిగుడిసె కాస్త కూలిపోవడంతో బాత్రూంలోనే నివాసముంటోంది. బాలనరసమ్మ పడుతున్న అవస్థలు చూసిన కొందరు గ్రామస్తులు ఆమె పరిస్థితిని తెలియజేస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చేశారు. పలువురి దాతల సహకారంతో రూ.88వేలకు పైగా సమకూర్చుకుని, బాలనరసమ్మకు రేకులతో కూడిన ఇల్లు నిర్మించి ఇటీవల ఆమెకు అందజేశారు. తనకు ఇల్లు నిర్మించి ఇచ్చిన గ్రామస్తులతో పాటు సహకరించిన దాతలకు బాలనరసమ్మ కృతజ్ఞతలు తెలియజేసింది.

రోడ్డును కమ్మేస్తున్న కంపచెట్లు


అడ్డగూడూరు- మంగమ్మగూడెం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంప చెట్లు

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండల కేంద్రం నుంచి మంగమ్మగూడెం వెళ్లే బీటీ రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగాయి.పెరిగిన కంపచెట్లను తొలగించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం మండల కేంద్రం నుంచి మంగమ్మగూడెం, కొండపేట అజీంపేట, వెల్దేవి గ్రామాల ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డును కమ్మేయడంతో ఈ దారి గుండా పోయే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మూల మలుపుల వద్ద పరిస్థి మరీ దారుణంగా ఉన్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికై సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

శిథిలావస్థలో పోలీస్ క్వార్టర్స్


పెచ్చులూడుతున్న పోలీస్ క్వార్టర్స్

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన, పాత డీఎస్పీ కార్యాలయాల వద్ద నిర్మించిన పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకున్నాయి. చాలా ఏళ్ల క్రితం పోలీసు సిబ్బంది కోసం నిర్మించిన క్వార్టర్స్ గోడలు పెచ్చులూడి ప్రస్తుతం శిథిల దశకు చేరాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. అయినా కొంతమంది పోలీసులు అందులోనే నివసిస్తుండడం గమనార్హం. క్వార్టర్స్ కూలిపోయే స్థితి ఉన్నా ఖాళీ చేయడం లేదని తెలుస్తోంది. వర్షాకాలంలో కాలం చెల్లిన భవనాలను కూల్చే పనులు చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు పోలీస్ క్వార్టర్స్ ఎందుకు దృష్టి పెట్టడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.